జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 8 జూన్ 2026 | సంపుటి : 14 | సంచిక : 278 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# హామీల అమలులో కాంగ్రెస్



ప్రజా సమస్యలపై ఉద్యమించాలి
బీఆర్ఎస్ సీనియర్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, చామకూర మహేందర్‌రెడ్డి
నాగారంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం

**మేడ్చల్**

420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిండా ముంచిందని బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి విమర్శించారు. నాగారం, దమ్మాయిగూడ, కీసర డివిజన్లలో ఆదివారం సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్‌పై బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓట రు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బూత్ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి బూ త్‌లో ఉన్న ఓటర్లను పరిశీలించి, ఓటర్ల సవరణ కార్యక్రమంలో ఒక్క ఓటు కూడా రద్దు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సభ్యత్వంలో మేడ్చల్‌ను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. పార్టీకి బలం, బలగం కార్యకర్తలే అని.. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తామన్నారు.



# డంపింగ్ యార్డు వద్దు.. ఐటీ కారిడార్ ముద్దు

బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సత్యనారాయణ.
డంపింగ్ యార్డు ఏర్పాటు ఉద్యమంలో బిఆర్ఎస్ ముందుంటుంది
బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ నేతలు..
సిద్దాపూర్ లో వంటా వార్పు కార్యక్రమం.

**కొత్తూర్ జూన్ 07 (ప్రజా జ్యోతి)**

డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా సిద్దాపూర్ లో ఆదివారం బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో నేతలు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ప్రతి ఇంటి నుండి బియ్యాన్ని తీసుకువచ్చి డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలంలో వంటలు చేసి అక్కడే భోజనాలు చేశారు. ప్రాణాలు పణంగా పెట్టైనా సరే డంపింగ్ యార్డ్ ను అడ్డుకొని తీరుతామని ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేశారు. పార్టీలు కాదు ప్రాణాలు ముఖ్యం అని ఇతర పార్టీ నేతలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాల కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వం ఐటీ పార్క్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని అసైన్ భూములను టిజిఐఐసికి అప్పజెప్పితే కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి ప్రజల జీవితాలను అంధకారం చేస్తే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఐటీ పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి మా బతుకులు బాగుపడతాయి అని ఆశించిన యువత డంపింగ్ యార్డ్ ప్రకటనతో భయాందోళనలో ఉన్నారని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా డంపింగ్ యార్డ్

- మిగతా2లో

# పిడుగు పడి మహిళ దుర్మరణం.. రెండు ఎడ్లు మృతి



**చేవెళ్ల జూన్ 07(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల పరిధిలో ఆదివారం కురిసిన వర్షాలతో పాటు పిడుగుపాట్లు విషాదాన్ని మిగిల్చాయి. కేసారం గ్రామంలో వర్షం పడుతున్న సమయంలో పిడుగు పడి ఓ మహిళ దుర్మరణం చెందింది. ఈ ఘటన గ్రామంలో విషాద ఛాయలు నింపింది. అదే మండలంలోని గుండాల గ్రామంలో గ్రామానికి చెందిన యాలాల మల్లారెడ్డికి చెందిన రెండు ఎడ్లు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన ఎడ్ల విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. ఒక్కసారిగా రెండు ఎడ్లు మృతి చెందడంతో తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఆదుకోవాలని కోరారు.



# రైతులకు పూర్తిస్థాయి న్యాయం చేశాకే కోహెడ మార్కెట్ పనులు ప్రారంభించాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుఎన్.రాంచందర్ రావు డిమాండ్.

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 07(ప్రజాజ్యోతి)**

రంగారెడ్డి జిల్లా కోహెడలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న స్థానిక రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసి వారికి చట్టబద్ధమైన పరిహారం చెల్లించిన తర్వాతనే అక్కడ ఎలాంటి నిర్మాణ పనులైనా చేపట్టాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కోహెడ భూ బాధితులు, బాధిత రైతు కుటుంబాలతో కలిసి ఆయన విస్తృత స్థాయి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను ఆయన మీడియా ముఖంగా సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టడాన్ని బీజేపీ వ్యతిరేకించడం లేదు. కానీ,అభివృద్ధి పేరుతో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న అన్నదాతల పొట్ట కొట్టడం, వారి భూములను బలవంతంగా లాక్కోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. కోహెడలో రైతుల ఆందోళనలను అణచివేయడానికి భారీగా పోలీసులను మోహరించి, జేసీబీలతో భూములను చదును చేయడం ప్రభుత్వ

- మిగతా2లో



# నాగోల్ నూతన ఆర్టీవోగా సి.హెచ్ కొండయ్య బాధ్యతల స్వీకరణ





**రంగారెడ్డి జూన్ 07(ప్రజాజ్యోతి)**

రవాణా శాఖ సేవలను మరింత పారదర్శకంగా ప్రజలకు సులభంగా అందించడమే తమ లక్ష్యం అని, డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ అర్హులైన అభ్యర్థులకు వేగవంతమైన సేవలను అందిస్తామని నాగోల్ ప్రాంతీయ రవాణా అధికారి(ఆర్టీవో) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ కొండయ్య అన్నారు. ఆయనతో పాటుగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు(ఎంవిఐలు)గా టి.వెంకటేశ్వరరావు, నేహా రాజశేఖర్, లావణ్యలు కూడా బాధ్యతలను చేపట్టారు. ఇంతకు ముందు నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ ఇన్చార్జి ఆర్టీవో గా విధులు నిర్వర్తించిన టి. అమర్ నాథ్ ఇబ్రహీంపట్నం మన్నెగూడ ఆర్టీవో కార్యాలయానికి బదిలీ కాగా, నల్లగొండలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న సిహెచ్ కొండయ్య పదోన్నతి పై నాగోల్ కు బదిలీ అయ్యి బాధ్యతలు స్వీకరించారు. గద్వాలలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లుగా విధులు నిర్వర్తించిన టి. వెంకటేశ్వరరావు, సికింద్రాబాద్ నుండి నేహా రాజశేఖర్, నల్లగొండ నుండి లావణ్యలు బదిలీపై వచ్చి నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ కార్యాలయంలో వారు తమ విధులను స్వీకరించారు. ఈ సందర్భంగా నాగోల్ ఆర్టీవో సిహెచ్ కొండయ్య మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చి ప్రతి ఒక్కరికి మర్యాదపూర్వకంగా సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని,రోడ్డు భద్రతపై ప్రజలకు మరింత అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజల సహకారంతో నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ ను ఆదర్శవంతమైన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు,శాఖ సిబ్బందిని ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ,వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి విచ్చేసే ప్రజలకు జాప్యం లేకుండా వారి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజల మన్ననలు అందుకోవాలని సూచించారు.

# గాయత్రి నగర్ కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం

## నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్

**అల్వాల్ , జూన్ 7 (ప్రజా జ్యోతి) :** 195 కనాజిగూడ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదలకు తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ సంక్షేమం కోసం నూతన కార్యవర్గం సమిష్టిగా పనిచేయాలని, ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గాయత్రి నగర్ కాలనీని ఆదర్శవంతమైన కాలనీలలో ఒకటిగా తీర్చిదిద్దేందుకు నివాసితులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గాయత్రి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు మల్లిక, ఉపాధ్యక్షుడు వి.పి. విజయ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సంయుక్త కార్యదర్శి జె.ఎస్. అనిత, ఖజాంచి మహేష్లను మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, రోడ్ల మరమ్మతులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కాలనీ ప్రజల సహకారంతో సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ నాయకులు మురళీ గౌడ్, విజయ్ శేఖర్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గానికి తమ మద్దతు ప్రకటించారు. నూతన కార్యవర్గం నాయకత్వంలో గాయత్రి నగర్ కాలనీ మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ధరల పెరుగుదలపై 10న కలెక్టరేట్ ముట్టడి

## - సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**చేవెళ్ల జూన్ 07(ప్రజా జ్యోతి):** పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా ఈ నెల 10న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీజేపీ పాలనలో సామాన్య ప్రజల జీవితం భారంగా మారిందన్నారు. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు పప్పులు, నూనెలు, కూరగాయలు వంటి పనులు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలపై అదనపు భారం మోపుతున్నాయని విమర్శించారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు



అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని, ప్రజల కొనుగోలు శక్తి రోజురోజుకు తగ్గిపోతోందని అన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సబ్సిడీపై రేషన్ సరుకులు అందించాలని, నల్లబజారు, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఈ నెల 10న జరిగే ధర్నాలో పార్టీ శ్రేణులు, రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జంగయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కె.రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఎండీ మక్బూల్, వడ్ల మంజుల, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలి

## -- ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల కోసం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కొత్త హామీలు ఇవ్వడానికి ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తింపు పొందిందన్నారు. ఐటీ రంగ విస్తరణ, ఫ్లైఓవర్లు, రోడ్ల అభివృద్ధి,మిషన్ భగీరథ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలతో శేరిలింగంపల్లి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చాలా కాలం గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో పూర్తిస్థాయి పురోగతి కనిపించడం లేదన్నారు. మహిళలు, రైతులు,యువత, నిరుద్యోగులు, మధ్యతరగతి ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ వాటి అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని,మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్యలు, రోడ్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయకుండా కొత్త శంకుస్థాపనలు చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని పేర్కొన్నారు.అలాగే శేరిలింగంపల్లి రాజకీయాల గురించి మాట్లాడే ముందు స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా అరికేపూడి గాంధీ ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలో ఉన్నారో,ఆయన రాజకీయ వైఖరి ఏమిటో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.పార్టీ మార్పులు, రాజకీయ అవకాశవాదం గురించి మాట్లాడే నాయకులు ముందుగా తమ వైఖరిని ప్రజల ముందు స్పష్టంగా ఉంచాలని అన్నారు. శేరిలింగంపల్లి ప్రజలు రాజకీయ ప్రసంగాల కోసం కాకుండా అభివృద్ధి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు.ప్రజలకు జవాబు చెప్పాల్సిన సమయం వచ్చింది. శంకుస్థాపనల కంటే హామీల అమలే ముఖ్యమని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలి. శేరిలింగంపల్లి ప్రజలకు వాస్తవాలు చెప్పి, అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి.ఉద్యమకారుడు శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ డిమాండ్ చేసారు.

# రైతులకు పూర్తిస్థాయి న్యాయం చేశాకే కోహెడ మార్కెట్ పనులు ప్రారంభించాలి



-మొదటిపేజీ తరువాయి

నిరంకుశత్వానికి అద్దం పడుతోంది.తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళా రైతులను, వృద్ధులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని,నష్టపరిహారం చెల్లించకుండా భూమిని గుంజుకోవడం ఏంటి?బాధితులుగా మారిన అసలైన లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి, ప్రస్తుత ఓపెన్ మార్కెట్ రేటు ప్రకారం డబ్బులు చెల్లించాలి లేదా భూమికి భూమి కేటాయించి రైతులకు పూర్తి భరోసా ఇవ్వాలి. భూమిని ఇచ్చిన రైతులకు ఎకరానికి 600గజాల చొప్పున స్థలాన్ని కేటాయించాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.కోహెడ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.రైతులకు న్యాయబద్ధమైన పరిహారం,పునరావాసం దక్కేంత వరకు భారతీయ జనతా పార్టీ బాధితుల పక్షాన నిలబడి క్షేత్రస్థాయి పోరాటాలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నోముల దయానంద గౌడ్,అందేలా శ్రీరాములు యాదవ్, పోరెడ్డి అర్జున్ రెడ్డి,కొత్త రాంరెడ్డి,ఎలిమినేటి నరసింహా రెడ్డి,కాందాల బల్దేవ్ రెడ్డి, కొండ్రు పురుషోత్తం, బసరాజు సురేష్, కోలన్ రవీందర్ రెడ్డి, కరాడీ అనిల్, బాచ్చిగాళ్ళ రమేష్, నందగిరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్యాంక్రియా టైటిస్‌ను నిర్లక్ష్యం చేయొద్దు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 07(ప్రజాజ్యోతి)** ప్యాంక్రియా టైటిస్ ను నిర్లక్ష్యం చేయవద్దని హయత్ నగర్ నీలాద్రి హాస్పటల్ చైర్మన్ జితేందర్ రెడ్డి అన్నారు.తీవ్రమైన కడుపు నొప్పి ప్యాంక్రియాటైటిస్ లక్షణాలు కావచ్చు అన్నారు. పై కడుపులో తీవ్రమైన నొప్పి రావడం, నొప్పి వెన్ను వరకు వ్యాపించడం, జ్వరం వికారం వాంతులు, తిన్న తర్వాత నొప్పి పెరగడం దీని ప్రధాన లక్షణం అన్నారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స తీసుకోవడం ముఖ్యమన్నారు.హయత్ నగర్ నీలాద్రి ఆసుపత్రిలో చికిత్స అందించేందుకు ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రోహిత్ రెడ్డి అందుబాటులో ఉంటారన్నారు. హయత్ నగర్ నీలాద్రి ఆస్పత్రిలో అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో రోగులకు మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# షాద్‌నగర్ -- కొత్తూరు రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..

## రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్



**కొత్తూర్ జూన్ 07 (ప్రజా జ్యోతి)** షాద్‌నగర్ నుంచి కొత్తూరు వరకు ఉన్న ప్రధాన రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ రహదారిపై వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రజల ప్రాణ రక్షణ కోసం ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు అమర్చాలని సంబంధిత అధికారులు, జాతీయ రహదారి శాఖ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కూడా రహదారిపై భద్రతా చర్యలు పెంచి ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేశారు.

# సురేందర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే బీఎంఆర్

**యాలాల్ జూన్ 7 ప్రజా జ్యోతి**



ఇటీవల కాలి శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డిని వారి నివాసంలో ఆదివారం పరామర్శించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధైర్యంగా ఉండాలని త్వరగా కోలుకుంటారని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించారు.

# చెత్త ట్రాన్స్ఫర్ కేంద్రాన్ని పరిశీలించిన జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి





**అల్వాల్ జూన్ 7 : (ప్రజా జ్యోతి)** మచ్చ బొల్లారం హిందూ శ్మశానవాటిక (సర్వే నెం.199)లో నిర్వహిస్తున్న చెత్త ట్రాన్స్ఫర్ కేంద్రాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (చీ=జ) సభ్యురాలు శ్రీమతి విజయ భారతి గారు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మరియు సామాజిక కార్యకర్తలు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, పర్యావరణ మరియు ప్రజారోగ్య సమస్యలు, శ్మశానవాటిక పవిత్రతకు భంగం కలుగుతోందన్న అంశాలతో పాటు గతంలో కమిషన్‌కు అందిన ఫిర్యాదులను కూడా పరిగణనలోకి తీసుకుని సమగ్రంగా పరిశీలిస్తామని విజయ భారతి గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు గారు కూడా హాజరయ్యారు. శ్మశానవాటిక భూమి యాజమాన్యానికి సంబంధించిన పూర్తి వివరాలు, ఆ స్థలంలో చెత్త ట్రాన్స్ఫర్ కేంద్రం నిర్వహించేందుకు ఉన్న అనుమతులు, అధికారిక పత్రాలు మరియు సంబంధిత రికార్డులను సమర్పించాలని చీ=జ సభ్యురాలు డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే మున్సిపల్ అధికారులకు 15 రోజుల గడువు విధిస్తూ, సంబంధిత పత్రాలు మరియు తమ నివేదికను కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించారు. ఇప్పటికే పలుమార్లు ఇదే సమాచారం కోరగా మున్సిపల్ అధికారులు సరియైన సమాధానం ఇవ్వకపోవడం పట్ల కమిషన్ సభ్యురాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి గడువు లోగా సమాచారం పంపని పక్షంలో తాము కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. అనంతరం చెత్త ట్రాన్స్ఫర్ కేంద్రాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన విజయ భారతి గారు, చెత్తను కుదింపు (ప్రెస్సింగ్) చేసే ప్రక్రియలో ఉత్పత్తి అవుతున్న ద్రవ వ్యర్థాలు భూమిలోకి వొదలడవొదలడం వల్ల భూగర్భ జలాలను కలుషితం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈతీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నివాసితులు, ఉదయ్ ప్రకాష్ – అధ్యక్షుడు, సుధాకర్ పడాల – జనరల్ సెక్రటరీ,మచ్చ బొల్లారం జేఏసీ,కవిత,పుష్పావతి రోహిత్ రావు, పవన్ , ప్రవీణ్ కుమార్ ప్రవీణ్, కనకాయ, ఉమ, నర్మద వివిధ పార్టీల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు,

## శ్రీశ్రీశ్రీ వీరన్నగుట్ట భద్రకాళి రామలింగేశ్వరస్వామి క్షేత్రం

# అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

రంగారెడ్డి జూన్07 (ప్రజా జ్యోతి) లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ వీరన్న గుట్ట భద్రకాళి రామలింగేశ్వర స్వామి క్షేత్రం అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని భరాస యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లోని దాదాపు పది నుండి పన్నెండు కాలనీల ప్రతినిధులు,కాలనీవాసులు పాల్గొని క్షేత్ర అభివృద్ధి,కాలనీ సమస్యలపై సంబంధించిన పలు అంశాలపై తమ అభిప్రాయాలు సూచనలు తెలియజేశారు.కాలనీ నందు పలు సమస్యలు నెలకొని ఉన్నాయని, ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, రహదారులు పార్కింగ్,తాగునీరు, విద్యుత్ దీపాలు, పరిశుభ్రత వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై చర్చించారు.అలాగే కొన్ని కాలనీల నందు రోడ్లు, డ్రైన్స్, మంచినీటి వ్యవస్థ మెరుగుపరచాలని కోరారు. అనంతరం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాలని అభివృద్ధిలో భాగంగా కాలనీ అసోసియేషన్ పాత్ర ఎంతో కీలకం అని అన్నారు.మొదటగా భూగర్భ వ్యవస్థ పూర్తి అయ్యాక మిగిలిన అభివృద్ధి కార్యక్రమలు చేయడం జరుగు తుంది అని అన్నారు.దానిలో భాగంగా ముందుగా ట్రంక్ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.ప్రస్తుతం



కొన్ని కాలనీల నందు నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో కొంత ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో అధికారులకు మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు.అతి త్వరలోనే అన్ని కాలనీవాసులకు డ్రైన్స్, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశాక రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.అలాగే వీరన్నగుట్ట క్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన పుణ్యక్షేత్రమని, భక్తులకు అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. దాదాపు పది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఇట్టి దేవాలయం నందు గతంలో అప్పటి దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ని పిలిపించి దేవాలయ అభివృద్ధికి దాదాపు 18 కోట్ల రూపాయలు మంజూరు చేయిం చడం జరిగింది.దానిలో భాగంగా మొదటి విడతగా అయిదు కోట్ల రూపాయలతో దేవాలయం చుట్టు ముట్టు కాంపౌండ్ వాల్ నిర్మించడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం దేవాలయ అభివృద్ధి మందకోడిగా సాగుతున్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లో ఇట్టి దేవాలయం అభివృద్ధి విషయంలో ఎలాంటి వెనకడుగు వేసేది లేదని తెలిపారు.ఆరు నూరైనా దేవాలయం అభివృద్ధి విషయంలో ఇట్టి వీరన్నగుట్టను అద్భుతమైన దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు.స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో క్షేత్ర అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని ఇచ్చారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,చెన్నగోని శ్రీధర్ గౌడ్,నక్కరవీందర్ గౌడ్, సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి, ధనలక్ష్మి, కళ్లెం రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తూరులో ముగిసిన కేపీఎల్ 9 క్రికెట్ టోర్నమెంట్

క్రీడాకారులకు బహుమతులు అందజేసిన కర్రోళ్ల సురేందర్, నవీన్ చారి, ఆంజనేయులు గౌడ్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,తుప్పర రవీందర్,జెనిగ శివ




**కొత్తూర్ జూన్ 07 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మున్సిపాలిటీలో కేపీఎల్ 9 క్రికెట్ టోర్నమెంట్ నేటితో ముగిసింది.కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో ఏర్పాటు చేసిన టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి.నేడు ఫైనల్ లో ఆర్ సి బి వర్సెస్ కొత్తూరు రాయల్స్ టీం హోరా హోరీగా పోరాడి చివరకు ఆర్సిబి టీం విజేతగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కర్రోళ్ల సురేందర్,నవీన్ చారి,ఆంజనేయులు గౌడ్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,తుప్పర రవీందర్,జెనిగ శివ హాజరై డిన్నర్ టీం కెప్టెన్ డబ్ల్యూకు బహుమతి తో పాటు 15 వేల నగదును, అలాగే రన్నర్ టీం కొత్తూరు రాయల్ టీంకు బహుమతి తో పాటు పదివేల నగదును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని వారు పేర్కొన్నారు.ఆటల్లో గెలుపోటలములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ వెంకట్ ముదిరాజ్, ఎండి నజీర్,మామిళ్ల సురేష్, వెంకీ సార్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# శుభోదయ కాలనీలో వారం రోజులుగా వెలగని స్ట్రీట్ లైట్స్

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 07(ప్రజాజ్యోతి)**

హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని శుభోదయ కాలనీలో గత వారం రోజులుగా కొన్నిచోట్ల స్ట్రీట్ లైట్స్ వెలగకపోవడంతో కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు,సంబంధిత సిబ్బందికి ఫిర్యాదు చేసిన స్పందించడం లేదన్నారు. ఇటీవల శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 1 లోని ఓ ఇంటిలోకి అర్ధరాత్రి సమయంలో ఓ అపరిచిత వ్యక్తి ప్రవేశించేందుకు ప్రయత్నించాడని మేలుకొని చూడగా ఆ వ్యక్తి అక్కడి నుండి పారిపోయాడని,తమ గల్లీలోని స్ట్రీట్ లైట్ పనిచేయకపోవడంతో ఆ వ్యక్తిని గుర్తించలేకపోయామని కాలనీవాసులు తెలిపారు. వేసవికాలం కావడంతో ఉక్కపోతను భరించలేక ఇంటిపైన కొందరు కాలనీవాసులు నిద్రిస్తున్నారని,ఇదే అదనుగా చేసుకొని దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉంటుందని కాలనీవాసులు వాపోతున్నారు.వెంటనే తమ కాలనీలో వెలగని స్ట్రీట్ లైట్స్ కు




మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.ఈ విషయంపై ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ ఎల్బీనగర్ జోన్ ఎలక్ట్రికల్ డిప్యూటీ ఈఈ పావని ని ఫోన్ లో సంప్రదించి వివరణ కోరగా జిహెచ్ఎంసి కి సంబంధించిన కాంట్రాక్టర్ సిబ్బందికి వేతనాలు చెల్లించకపోవడంతో వారు విధులకు హాజరు కావడం లేదని సంబంధిత కాంట్రాక్టర్ తో తాము మాట్లాడడం జరిగిందని మరో రెండు రోజుల్లో సిబ్బంది విధుల్లో చేరుతారని,వెలగని స్ట్రీట్ లైట్స్ సమస్యను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

??

# అందరం కలిసి పోరాడుదాం

పార్టీలకు అతీతంగా ఏకమయ్యే సమయం వచ్చింది

రాజకీయాలకతీతంగా పోరాడుదాం

జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్ పిలుపు



**కొత్తూర్ జూన్ 07 (ప్రజా జ్యోతి)** ప్రతిపాధిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ సిద్ధాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలు, తాండాల యువకులు, అన్ని రాజకీయ పార్టీల నేతలు, జేఏసీ నాయకులు కలిసి ఆదివారం బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డంపింగ్ యార్డ్ రాకుండా అడ్డుకునేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై చర్చించారు.ఈ సమావేశంలో స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ గళాన్ని వినిపించారు. నాయకులను కలిసి రావాలని కోరారు. ఊరి ముంగిట చెత్త కుప్పలను సహించేది లేదని యువకులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో భవిష్యత్తు పోరాట కార్యాచరణపై పెద్దలు రాజకీయ నేతలు యువతకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా రాజకీయాలకతీతంగా, బేషజాలాలు పక్కన పెట్టి అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.ఇది ఏ ఒక్కరి సమస్యనో, లేదా ఒక పార్టీకి సంబంధించిన విషయమో కాదు. మన భవిష్యత్తును, మన ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.యువత చేపట్టే ప్రతి పోరాట కార్యక్రమానికి తాము ముందుండి మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. పార్టీలను పక్కన పెట్టి మన ప్రాంత భవిష్యత్తు కోసం కొట్లాడాల్సిన సమయం ఆసన్నమైందని... వీలైతే జాయింట్ యాక్షన్ కమిటీ లో మార్పులు చేర్పులు చేసుకుందామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని ప్రధాన పార్టీల నాయకులు, యువకులు గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఫ్రెండ్ నాట్ ఎండ్ మూవీ షార్ట్ మూవీ పోస్టర్ ఆవిష్కరించిన గణేష్ ముదిరాజ్

- మూవీ ఘనవిజయం సాధించాలని ఆకాంక్ష




**శేరిలింగంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి):** ఫ్రెండ్ నాట్ ఎండ్ మూవీ షార్ట్ మూవీ పోస్టర్‌ను ఆదివారం రోజు మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ చిత్రంలో అంజి హీరోగా,స్మార్ట్ సుప్రియ హీరోయిన్‌గా నటించగా, అరుణ్ చిరుమణి కథా రచయిత మరియు దర్శకుడిగా వ్యవహరించారు.ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందుతూ ఘన విజయాన్ని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాననీ,చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలిపాడు.ఈ కార్యక్రమంలో వై. నితిన్, శంకర్, సాయి నరసింహ, నీలకంత, చిన్న నాని, నరసింహ,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు వద్దు.. ఐటీ కారిడార్ ముద్దు



-మొదటిపేజీ తరువాయి

ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు.స్థానిక ప్రజలకు యువతకు నేను విజ్ఞప్తి చేస్తున్న పార్టీలకతీతంగా ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు కలిసి రావాలని అన్నారు.నలుగురుతో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం ఎలాగైతే రాష్ట్రాన్ని సాధించుకుందో డంపింగ్ యార్డ్ ను సైతం ఇక్కడి నుంచి పంపించేంతవరకు తమ పోరాటం ఆగదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా ఉద్యమాలు చేపడితే పార్టీలకతీతంగా మద్దతు తెలిపి వారితో కలిసి పని చేస్తామని చెప్పారు.నేడు చుట్టూ ఉన్న 30 గ్రామాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీతో కలిసి రావడానికి సిద్ధమవుతుంటే అధికార పార్టీ నాయకులు యువకులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. డంపింగ్ యార్డ్ వద్దనుకుంటే మాతో కలిసి రండి లేదా మీరు ప్రజా ఉద్యమాలు చేపడితే మీతో మేము కలిసి రావడానికి సిద్ధంగా ఉన్నాం.బిఆర్ఎస్ పార్టీ చేసే ఉద్యమాలను ప్రభుత్వం పోలీసులచే అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ సలహాదారు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,కన్వీనర్ లు బొజ్జ శ్రీనివాస్ రెడ్డి,వడ్డే బాలయ్య,నేతలు కడల శ్రీశైలం,నరేందర్ రెడ్డి,బాబు రాజు నాయక్,రెడ్యానాయక్,వడ్డే మల్లేష్,రాజు నాయక్,నాను నాయక్,జాంప్ల,చందర్ నాయక్, వడ్డే మహేష్,కుమ్మరిగూడెం పాండు,జామకాయల కృష్ణయ్య, ఎమ్మె రాఘవేందర్,గూడూరు శ్రీను,ఎమ్మె మల్లేష్,దండు తిరుపతయ్య,బుడుగు ఆంజనేయులు,యాదగిరి,గుని మహేష్,శ్రీనివాసు,ఎమ్మె జంగయ్య,అంబటి మల్లేష్,ఎమ్మె నరసింహ,ఎమ్మె కృష్ణయ్య, బీరప్ప,శ్రీకాంత్,ఐలేష్,ఆర్ల నరసింహ,జామకాయల నందు, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్లలో భక్తిశ్రద్ధల నడుమ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర

## స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బండి రమేష్





**కూకట్ పల్లి, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీలో ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి ఆలయంలో ఆదివారం నిర్వహించిన జాతర ఉత్సవాలు, స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్ -- పూజిత దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజనాలతో కిక్కిరిసి పోయింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయం పరిసరాలు భక్తిరసంతో నిండిపోయాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు భారీ స్థాయిలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, వేల సంఖ్యలో హాజరైన భక్తులకు ప్రసాద విందును అందించారు. భక్తులు నిర్వాహకుల సేవా కార్యక్రమాలను అభినందిస్తూ స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఉదయ్, అరవింద్, గోపాల్ చౌదరి, రంగమోహన్, ఆదినారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. "భక్తి, సంప్రదాయం, సామాజిక సేవల సమ్మేళనంగా నల్లగండ్లలో జరిగిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి జాతర -- కళ్యాణ మహోత్సవం విశేషంగా ఆకట్టుకుంది."

## యోగాసనాలతో.. ఉత్సాహంగా 'హ్యాపీ సండే'



**చేవెళ్ల జూన్ 07(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం ఆదివారం సందడిగా మారింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' (90 రోజుల కార్యాచరణ)లో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'హ్యాపీ సండే' కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'క్లీన్ చేవెళ్ల--గ్రీన్ చేవెళ్ల' నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో పురపాలక అధికారులు, మహిళలు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యోగాసనాలు, వార్మప్ వ్యాయామాలు చేస్తూ ఆరోగ్యకర జీవనశైలిపై అవగాహన పెంపొందించుకున్నారు. నిత్య జీవిత ఒత్తిడిని తగ్గించి శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంచుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పురపాలక సంఘం చైర్‌పర్సన్ సమత వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోందన్నారు. భవిష్యత్తులోనూ 'హ్యాపీ సండే' కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్‌లో గెలిచిన ఆర్సీబీ టీం

ఆర్సిబి టీంకి శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు శివ చారి



**కొత్తూర్ జూన్ 07 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీలో రెండు నెలల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో ఆర్సిబి టీం గెలుపొందింది. ఈ టీంకు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివ చారి స్పాన్సర్ చేసిన టీం గెలుపొందడంతో టీం సభ్యులు డీజే ఏర్పాటు చేసి యువ నాయకుడు శివ చారి తో కలిసి చిందులేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జంగ గళ్ళ అనిల్, నాగేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మాన్‌సూన్ రెగట్టా సెయిలింగ్ చాంపియన్‌షిప్

-విజేతలకు పతకాలు అందజేసిన ప్రభుత్వ కార్యదర్శి కె.రామకృష్ణారావు



**హైదరాబాద్, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** ఈనెల 2 నుంచి హుస్సేన్‌సాగర్‌లో జరిగిన 17వ మాన్‌సూన్ రెగట్టా నేషనల్ ర్యాంకింగ్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో పలు విభాగాల్లో పతకాలు సాధించిన తెలంగాణ సెయిలర్లకు ఆదివారం జరిగిన ముగింపు వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ చీఫ్ కోచ్ సుహైమ్ షేక్ తో కలసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అండర్-16 బాయ్స్‌లో రవికుమార్ స్వర్ణం, పూట్ల నరసింహ రజతం, నీలకొండ మణి కాంస్యం, అండర్-16 గర్ల్స్‌లో రమీజా భాను స్వర్ణం, శృంగారి రాయ్ రజతం, సాక్షి కుమారి కాంస్యం, అండర్-18 మిక్స్‌డ్ డబుల్ హ్యాండర్‌లో బద్రీనాథ్ నిరుడు-రిశ్విక జోడీ స్వర్ణం, చంద్రలేఖ తత్తరి-ధనుష్ జక్కుల రజతం, శిరీష జల్లమ్మగారి-రామ్ చరణ్ కాంస్యం, స్కిఫ్ బాయ్స్ విభాగంలో శరణ్య యాదవ్-శివం వాల్మీకి స్వర్ణం, వినోద్ దండు-అరవింద్ మలోత్ రజతం, మహమ్మద్ రిజ్వాన్-ధోకి సాత్విక్ కాంస్యం, సింగిల్ హ్యాండర్ బాయ్స్‌లో ప్రీత్ సివాల్ స్వర్ణం, హృదయ్ జైరామ్ జోషి రజతం, కౌనిక్ వర్ధన్ కాంస్యం, సింగిల్ హ్యాండర్ గర్ల్స్‌లో కాత్యాయని కౌశిక్ స్వర్ణం, కృతిక విశ్వనాథన్ రజతం, రమ్యశ్రీ చల్లా కాంస్య పతకాలు గెలుచుకున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న 2006-07 బ్యాచ్ విద్యార్థులు

స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసిన పూర్వ విద్యార్థుల సమావేశం



**మొయినాబాద్, జూన్ 07 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 2006-2007 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కౌషిం బౌలి సమీపంలోని ఓ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. చాలా కాలం తరువాత ఒకేచోట కలుసుకున్న విద్యార్థులు తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ చిన్ననాటి అనుభవాలు, ఉపాధ్యాయుల బోధన, పాఠశాలలో జరిగిన వివిధ కార్యక్రమాలను పరస్పరం పంచుకున్నారు. విద్య పూర్తయిన తరువాత వివిధ రంగాల్లో స్థిరపడిన స్నేహితులు ఒకరినొకరు కలుసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల రోజుల్లో ఏర్పడిన స్నేహబంధాలు కాలం గడిచినా అలాగే కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, యాదగిరి ముదిరాజ్, కటికె మహేష్, పవన్ సాగర్, ముత్యాల్, నాగ రాజు, విక్రమ్ ,మహేష్ ,రజిని, లలిత, నిర్మల, ప్రగతి, సబిత, తదితరుల స్నేహితులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను తరచూ నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

## వంట గ్యాస్ పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి

సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్



**కూకట్ పల్లి, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని శ్రీ శ్రీ నగర్ లో పార్టీ కార్యాలయం లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం కష్టజీవులపై వంటింటి గ్యాస్ ధరలు పెంచి కష్టజీవులపై కొరడా విధించిందని దీనిని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్ లు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంక్షోభానికి కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలే కారణమని దేశంలో రూపాయి విలువ రోజురోజుకీ క్షీనిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం 12 సంవత్సరాల లో 414రూ.ఉన్న గ్యాస్ ధరలను 994రూ పెంచిందని పేద ప్రజలకు ఎలాంటి సబ్సిడీ లేకుండా భారాలుగా ధరలను పెంచుతూ ప్రజలను మరింత దారిద్రంలోకి నెట్టేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు లక్షల్లో బ్యాంకు రుణాలు మాఫీ చేస్తూ వాటి అప్పుని పేద ప్రజలపై సబ్సిడీ లేకుండా ఎక్సైజ్ సుంకాల రూపంలో అధిక పన్నులు దేశ ప్రజలపై విధిస్తూన్నారు ఇదే నా దేశ ప్రజలపై కేంద్ర ప్రభుత్వం కీ ఉన్న భక్తి అని అన్నారు పెట్రోల్,డీజిల్ ధరలపై ఎక్సైజ్ సుంకాల ధరలు తగ్గించాలని అన్నారు. వెంటనే పెంచిన వంట ఇంటి గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ప్రజలందరినీ ఐక్యం చేసి ప్రజా పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ధర్మారావు, పి శంకర్, బి చైతన్య రెడ్డి, జోగారావు, నరసమ్మ, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం..!

**- చేవెళ్లలో ఈగల్ టీం, పోలీసుల ఆకస్మిక తనిఖీలు**





**చేవెళ్ల జూన్ 07 (ప్రజా జ్యోతి):** గంజాయి, డ్రగ్స్ సహా ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం ఈగల్ టీం బృందం, చేవెళ్ల పోలీసులు సంయుక్తంగా చేవెళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద ప్రాంతాలు, వ్యక్తులను పరిశీలిస్తూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా నిరోధించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక బృందాలతో తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని అధికారులు పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో మరో అడుగు న్యూ ఎమ్మెస్ కాలనీలో వాటర్ లైన్ పనులు

మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ జూన్ 7: ప్రజా జ్యోతి** అల్వాల్ పరిధిలోని న్యూ ఎమ్మెస్ కాలనీలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి కీలకమైన వాటర్ లైన్ పనులు నేడు ఘనంగా ప్రారంభమయ్యాయి. మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే శాంతి శ్రీనివాస్ రెడ్డి, న్యూ ఎమ్మెస్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వాటర్ లైన్ పనులు ప్రారంభమయ్యేలా కృషి చేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత వందలాది కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రానుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, తమ సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేసిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్న మాజీ కార్పొరేటర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బాలకృష్ణ, సెక్రెటరీ జనరల్ శివయ్య, శ్రీనివాస్, గంగాధర్, నవీన్, చిదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ అమెరికాకు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతినిధిగా ఎంపికైన మిర్యాల శ్రీనివాస్‌కు ఘన సన్మానం

### స్కై బ్యాంకెట్ హాల్‌లో వైభవంగా సన్మాన సభ
### విశిష్ట అతిథిగా హాజరైన జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి కెపిహెచ్బి 5వ ఫేజ్‌లోని స్కై బ్యాంకెట్ హాల్ వేదికగా జనసేన పార్టీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన సన్మాన సభ అట్టహాసంగా జరిగింది. జనసేన పార్టీ ఐటీ చైర్మన్ మిర్యాల శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున నార్త్ అమెరికాకు ప్రత్యేక ప్రతినిధిగా ఎంపిక కావడం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ విశిష్ట అతిథిగా హాజరై, మిర్యాల శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, ఐటీ విభాగ ప్రతినిధులు శ్రీనివాస్ సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

**పార్టీ బలోపేతంలో ఐటీ విభాగం కీలక పాత్ర.....**

ఈ సందర్భంగా మాట్లాడిన ప్రేమ్ కుమార్, జనసేన పార్టీ ఎదుగుదలలో ఐటీ విభాగం అత్యంత కీలక బాధ్యతను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. మిర్యాల శ్రీనివాస్ తన క్రమశిక్షణ, సమర్థవంతమైన నాయకత్వం, వ్యవస్థీకృత కార్యాచరణతో ఐటీ విభాగాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారని ప్రశంసించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా పార్టీ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో ప్రచారం చేయడంలో, అలాగే క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. పార్టీ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు ఎంతో విలువైనవని అన్నారు.

**సేవలకు దక్కిన గౌరవం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున నార్త్ అమెరికాకు ప్రత్యేక ప్రతినిధిగా ఎంపిక కావడం మిర్యాల శ్రీనివాస్ అంకితభావం, కృషి, సామర్థ్యానికి దక్కిన గుర్తింపు అని ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున పాల్గొన్న జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాయపాటి అరుణ, బొర్ర వెంకట అప్పారావు, వీర శంకర్ రావు, ఆర్డీఎస్ ప్రసాద్, అన్నపురెడ్డి వెంకటేశ్వర రావు, లిఖిత, కొల్లా శంకర్, వేముల మహేష్, మండలి అనిల్ కుమార్, పోలెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐటీ విభాగ ప్రతినిధులు, జనసైనికులు, వీర మహిళలు భారీ సంఖ్యలో హాజరై మిర్యాల శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. "పార్టీ కోసం నిరంతరం శ్రమించిన నాయకుడికి ప్రభుత్వం ఇచ్చిన గౌరవం -- నార్త్ అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా మిర్యాల శ్రీనివాస్ ఎంపిక" అనే భావనతో నిర్వహించిన ఈ సన్మాన సభ జనసేన శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. మిర్యాల శ్రీనివాస్ కొత్త బాధ్యతల విజయవంతమైన నిర్వర్తనకు నాయకులు, కార్యకర్తలు తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






### 18 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై మిత్రుల కలయిక
### ఆనందోత్సవంతో సంబరాల వేడుక
### హాజరైన ఉపాధ్యాయుల బృందం



**తలకొండపల్లి జూన్ 07 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 సంవత్సరంలో టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామ సమీపంలో పద్మ గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకోవడం జరిగింది.18సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు.తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం. చదువుకున్న రోజుల్లో ఉన్న తీపి జ్ఞాపకాలను గుర్తుచే సుకొని ఆనంద ఉత్సవాలతో సంబరాలు జరుపుకోవడం జరిగింది.హాజరైన ఉపాధ్యాయులలో రాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన్న కాశన్న,ఉపాధ్యాయులు వెంకటస్వామి, ప్రమోద్,బద్రి నాయక్,అశోక్,మైపాల్ రెడ్డి మరియు పూర్వ విద్యార్థులు ఉన్నారు.

# ఘనంగా ఉత్తమ పోలీసు సేవా అవార్డు గ్రహీత టి. నరసింహ రాజు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన నవజీవన్ నగర్ కాలనీ సెక్రటరీ, కాలం నిఘా రిపోర్టర్ ఆర్ కే రాజు పటేల్



**బాలానగర్ జూన్ 07: (ప్రజా జ్యోతి) :** ప్రజలకు అండగా నిలుస్తూ, చట్ట పరిరక్షణలో నిబద్ధత, నిజాయితీ, సేవాభావంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి. నరసింహ రాజు సార్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ పోలీసు సేవా పథకం అవార్డు గ్రహీతగా నిలిచిన నరసింహ రాజు పోలీసు శాఖలో ఆదర్శ అధికారిగా పేరు పొందారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, వాటి పరిష్కారానికి వెంటనే స్పందించే అధికారిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నేర నియంత్రణలో చొరవ, ప్రజల పట్ల మానవీయ దృక్పథం ఆయనను ఇతర అధికారుల కంటే ప్రత్యేకంగా నిలబెట్టాయి.

పోలీసు సేవ అనేది కేవలం ఉద్యోగం కాదని, ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేయాల్సిన బాధ్యత అని భావిస్తూ నరసింహ రాజు విధులు నిర్వహిస్తున్నారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా సమర్థవంతంగా వ్యవహరించడం, బాధితులకు ధైర్యం చెప్పడం, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండడం వంటి లక్షణాలు ఆయనకు ప్రజల్లో విశేష ఆదరణను తెచ్చిపెట్టాయి. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, యువతకు మార్గనిర్దేశం చేస్తూ, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలు ప్రశంసనీయమైనవి. పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిది. తన హోదాకు మించి మానవత్వానికి విలువ ఇస్తూ, అవసరమైన వారికి సహాయం అందించడంలో ఎప్పుడూ ముందుంటారని స్థానిక ప్రజలు కొనియాడుతున్నారు.

ఈసందర్భంగా నవజీవన్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ, కాలం నిఘా రిపోర్టర్ ఆర్ కే రాజు పటేల్ , హైదరాబాద్ సిటీ బ్యూరో వి. విష్ణుమూర్తి శుభోదయం న్యూస్ కుత్బుల్లాపూర్ రిపోర్టర్ ఎం. పీటర్, శుభోదయం న్యూస్ టి. నరసింహ రాజు సార్ కి, ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నరసింహ రాజు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని, పోలీసు శాఖలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజాసేవలో మరింత గుర్తింపు పొందాలని వారు ఆకాంక్షించారు. ఆయన సేవాస్ఫూర్తి, నిజాయితీ, మానవీయ విలువలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భగవంతుని ఆశీస్సులతో శ్రీ టి. నరసింహ రాజు మరిన్ని విజయాలు సాధించి, ప్రజల అభిమానాన్ని మరింతగా చూరగొని, పోలీసు శాఖకు మరింత కీర్తి తీసుకురావాలని కోరుతూ మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రజాసేవే పరమావధిగా, నిజాయితీయే ఆయుధంగా, మానవత్వమే మార్గంగా ముందుకు సాగుతున్న టి. నరసింహ రాజు కి జన్మదిన శుభాకాంక్షలు.

# భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం.. భర్త ఆత్మహత్య

### కుటుంబ కలహాలు ఒకరి ప్రాణాన్ని బలితీసుకున్నాయి



**బాలానగర్, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** భార్య కాపురానికి రావడం లేదనే మనస్థాపంతో ఓ పూజారి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ విషాద ఘటన సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. ఐడీపీఎల్ టౌన్‌షిప్‌లోని శివాలయంలో పూజారిగా పనిచేస్తున్న కొందూరి కిషోర్ శర్మ (42) ఆదివారం మధ్యాహ్నం తన నివాసంలో ఫ్యాన్ హుక్కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. భార్యతో ఏర్పడిన విభేదాలే ఈ దారుణానికి కారణమని తెలుస్తోంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... కిషోర్ శర్మ ఎనిమిదేళ్ల క్రితం పిఠాపురం గ్రామానికి చెందిన మల్లేశ్వరి దేవిని ప్రేమించి వివాహం చేసుకున్నారు. వీరికి సంతానం లేదు. అయితే, గత కొన్ని నెలలుగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు నడుస్తున్నాయి. ఈ క్రమంలోనే మూడు నెలల క్రితం మల్లేశ్వరి దేవి పుట్టింటికి వెళ్లిపోయింది. భార్యను కాపురానికి తీసుకురావడానికి కిషోర్ శర్మ చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఆయన తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. భార్య దూరం కాలేదనే మనస్థాపంతో, తీవ్ర ఒత్తిడికి లోనైన కిషోర్ శర్మ.. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని అఘాయిత్యానికి పాల్పడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి భైరవమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. భార్యాభర్తల మధ్య గొడవలకు గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# పురోగతిలో కిచెన్ బాస్కెట్ వైర్ సిరీస్

**ఖైరతాబాద్,జూన్7(ప్రజాజ్యోతి) :** దీర్ఘకాలిక వాటాదారుల విలువను పెంచడానికి, మార్కెట్ విస్తరణ, ఉత్పత్తి ఆవిష్కరణ మరియు డిజిటల్ పరివర్తనపై ఆధారపడిన వ్యూహాత్మక ప్రణాళికను సంస్థ ప్రకటించిందని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాడ్యులర్ కిచెన్‌ల కోసం రూపొందించిన, మన్నికైన మరియు నమ్మకమైన కిచెన్ హార్డ్‌వేర్ పరిష్కారమైన 'కిచెన్ బాస్కెట్ వైర్ సిరీస్' అమ్మకాలలో గణనీయమైన పెరుగుదల వృద్ధికి ప్రధాన కారణం. ఈ వృద్ధి సమర్థవంతమైన క్రాస్-సెల్లింగ్ వ్యూహాలను మరియు మెరుగైన డీలర్ వ్యాప్తిని ప్రతిబింబిస్తుందన్నారు. తన పంపిణీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడానికి, కంపెనీ కేరళలో 500 మందికి పైగా డీలర్ల భాగస్వామ్యంతో సమావేశాన్ని నిర్వహించిందన్నారు. నాణ్యమైన హార్డ్‌వేర్ పరిష్కారాల వ్యాప్తి తక్కువగా ఉన్న టైర్-×× మరియు టైర్-××× నగరాలలో గణనీయమైన వృద్ధికి అవకాశం ఉందని అని అన్నారు. డోర్లు, కిచెన్‌లు మొదలైనవాటిని కవర్ చేస్తూ ప్రీమియం, స్మార్ట్ మరియు బండిల్డ్ హార్డ్‌వేర్ విభాగాలలోకి విస్తరిస్తున్నామన్నారు. వార్డ్‌రోబ్‌లు మరియు యాక్సెస్ సిస్టమ్‌లు. బండిల్ చేయబడిన,పరిష్కారాలు మెరుగుపరుస్తాయన్నారు. రియల్ ఎస్టేట్ డెవలపర్‌లు, మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ యజమానులు మరియు ప్రభుత్వ సేకరణ సంస్థలతో ప్రాధాన్య సరఫరాదారుల గుర్తింపులను నిర్మిస్తున్నామన్నారు.

# తయారీ మౌలిక సదుపాయాల బలోపేతం చేసిన క్షితిజ్ పాలిలైన్

**సోమాజిగూడ,జూన్7(ప్రజాజ్యోతి) :** క్షితిజ్ పాలిలైన్ లిమిటెడ్, ఓంకార్ స్పెషాలిటీ కెమికల్స్ లిమిటెడ్ కొనుగోలు చెల్లింపు పూర్తయిందని, రీసైక్లింగ్ విస్తరణ కొనసాగుతోందని ప్రకటించినాట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం26 లో కంపెనీ బలమైన పురోగతిని నమోదు చేసిందన్నారు ; ఆదాయం 46శాతం పెరిగిందని, నికర లాభం3 55 కోట్లు ప్లాంట్ మరియు యంత్రాలలో పెట్టుబడులు పెట్టడం, ఉత్పత్తి సామర్థ్యాలను విస్తరించడం ద్వారా క్షితిజ్ పాలిలైన్ తన తయారీ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం కొనసాగించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడానికి మరియు భవిష్యత్ వ్యాపార వృద్ధికి మద్దతు ఇవ్వడానికి వీలుగా, కంపెనీ తన విస్తరించిన తయారీ కేంద్రాలలో కార్యకలాపాలను ప్రారంభించిందన్నారు. తన సుస్థిరత కేంద్రీకృత వృద్ధి వ్యూహంలో భాగంగా, క్షితిజ్ పాలిలైన్ ప్లాస్టిక్ రీసైక్లింగ్ విభాగంలోకి విస్తరణను ప్రారంభించిందన్నారు. రీసైక్లింగ్ సామర్థ్యాన్ని పెంచడం, వలయాకార ఆర్థిక వ్యవస్థ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, సుస్థిరత ఆధారాలను మెరుగుపరచడం, అలాగే రీసైకిల్ చేసిన ఉత్పత్తులకు పెరుగుతున్న దేశీయ మరియు ఎగుమతి డిమాండ్‌ను తీర్చడం లక్ష్యంగా, కంపెనీ అధునాతన రీసైక్లింగ్ యంత్రాలు మరియు ప్రాసెసింగ్ మౌలిక సదుపాయాలను ప్రణాళిక చేసి, అమలు చేసే ప్రక్రియలో ఉందన్నారు. రీసైక్లింగ్, సుస్థిరత మరియు పర్యావరణ నిబంధనల పాటింపుపై పెరుగుతున్న నియంత్రణ దృష్టి, రీసైక్లింగ్ పర్యావరణ వ్యవస్థలోని వ్యవస్థీకృత సంస్థలకు గణనీయమైన అవకాశాలను సృష్టిస్తుందని యాజమాన్యం విశ్వసిస్తోందని అన్నారు.

# హ్యాపీ.. బర్త్ డే రోహితన్నా..!

### ఘనంగా పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు
### శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్



**యాలాల :(జూన్ 07) ప్రజా జ్యోతి** తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని రోహిత్ రెడ్డి నివాసంలో జరిగిన వేడుకలకు యాలాల మాజీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గజమాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో సహిత చండీ హోమం

**హైందవ బంధువులు అందరూ ప్రతి ఒక్కరు పాల్గొనాలి**





**రాజేంద్రనగర్, జూన్ 07 (ప్రజా జ్యోతి)** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మరియు శ్రీ బాల శ్రీ శాస్త శ్రీ పీఠం సంయుక్తంగా నిర్వహించు శ్రీ రుద్ర సహిత చండీ హోమం కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో 25 -6- 2026 నుంచి 29 -6- 2026 వరకు జరుగును. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్నటువంటి చర్యలు కావచ్చు లేదా వాతావరణం లో వచ్చే మార్పులు కావచ్చు హైందవ సంస్కృతిలో మనకు ఋషులు లేక పెద్దలు కావచ్చు హోమాలు యాగాలకు అత్యున్నత స్థానం కల్పించారు. ఈ హోమాధులను దృష్టిలో పెట్టుకొని సామాన్య ప్రజలకు దరిద్రం దూరం అయి మరియు ఆరోగ్యం కోసం కావచ్చు శుభ ఫలితాలను అందజేయడం కోసం బాలశాస్త్ర శ్రీ పీఠం ఆధ్వర్యంలో శ్రీ రుద్ర సంధి హోమం సహిత చండీ హోమం ప్రముఖ చారిత్రాత్మక అమ్మపల్లి నర్ కూడా దేవాలయం ఎదురుగా ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం ఎదుట ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని చండీ దేవుని కృపకు పరమశివుని ఆశీస్సులకు పాత్రులు కాగలరని కోరుతున్నారు. ఈ పూజా కార్యక్రమంలో లక్ష్మీ గణపతి హోమం అయ్యప్ప హోమం సుబ్రహ్మణ్యస్వామి హోమం నవగ్రహ భద్రకాళి హోమాలు జరగనున్నట్లు ఆయన వెల్లడించారు. అఖిలభారత అయ్యప్ప దీక్షా సమితి పర్యవేక్షణలో శాస్త్రవేత్తంగా వేద పండితులు ద్వారా నిర్వహించబడుతుంది అను సూచించారు. అన్ని రకాలు గాఅమ్మ వారి ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. ఎక్కడైతే అమ్మవారి చండీయాగం జరుగుతుందో అక్కడ అమ్మవారు నెలకొని ఉంటారన్నారు.

# కేపీహెచ్‌బి ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై అభ్యంతరకర బ్యానర్లు.. ఆరుగురు పట్టివేత

**బోయిన్ పల్లి, జూన్ 07.(ప్రజా జ్యోతి):** కేపీహెచ్‌బీ ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మరియు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌పై అభ్యంతరకర, అసత్య, పరువునష్టం కలిగించే అంశాలతో కూడిన అనధికారిక బ్యానర్లను ఏర్పాటు చేసిన కేసులో ఆరుగురిని కేపీహెచ్‌బీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రజల్లో బీజేపీ పార్టీతో పాటు ఎంపీ ఈటల రాజేందర్ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఈ బ్యానర్లను ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 714/2026 కింద భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 352, 353(2) ప్రకారం కేసు నమోదు చేశారు. కేసులో నిందితులుగా జాన్యవుల రామకృష్ణ (51), గాజుల రాకేష్ (34), సయ్యద్ ఖుద్రత్ అహ్మద్ (50), సయ్యద్ మెహరాజ్ (35), షేక్ కలీమ్ (31), నసీర్ ఉద్దీన్ అలియాస్ అఫ్రోజ్ (32)లను గుర్తించారు. నిందితులు జాన్యవుల రామకృష్ణ, గాజుల రాకేష్‌లను జూన్ 7న అదుపులోకి తీసుకుని బీఎన్ఎస్ఎస్ 35(3) ప్రకారం నోటీసులు జారీ చేశారు. మిగిలిన నలుగురు నిందితులను జూన్ 6న పట్టుకుని వారికి కూడా నోటీసులు అందజేశారు. కూకట్‌పల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీమతి రితిరాజ్ ఐపీఎస్, కేపీహెచ్‌బీ డివిజన్ ఏసీపీ ఈ. రవికిరణ్ రెడ్డి పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ ఎస్. రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందం కృషి చేసి నిందితులను గుర్తించి పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే, రాజకీయ పార్టీల ప్రతిష్ఠను దెబ్బతీసే చర్యలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# పైలెట్ బర్త్ డే జోష్...!

**ఘనంగా పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదినం**

**శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి**



**యాలాల :(జూన్ 07) ప్రజా జ్యోతి** తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. హైదరాబాద్‌లోని రోహిత్ రెడ్డి నివాసంలో జరిగిన వేడుకలకు యాలాల బీఆర్ఎస్ పార్టీ సీనీయర్ నాయకులు అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో హాజరయ్యారు. పైలెట్ రోహిత్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. వారితో పాటు సర్పంచ్లు సీనియర్ నాయకులు నేతలు తదితరులు ఉన్నారు.


# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నంచర్లలో జామ తోట దగ్ధం

**పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో గోలి రాజేందర్ రెడ్డి అనే రైతుకు చెందిన జామ తోట ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. గ్రామ సమీపంలోని తన వ్యవసాయ భూమిలో రాజేందర్ రెడ్డి రెండు ఎకరాల్లో జామ తోటను సాగు చేశారు. ఆదివారం ఉదయం తోట పక్కనే వదులుగా ఉన్న తీగలు గాలికి చెట్టుకు తగలడంతో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి జామ తోటకు అంటుకున్నట్టు తెలిపారు. దీంతో రెండు ఎకరాల్లోని జామ తోట పూర్తిగా దగ్ధమైందని బాధిత రైతు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని రైతు రాజేందర్ రెడ్డి కోరారు.

# లంచం ఇవ్వకుంటే నీ భార్యను కూడా అరెస్ట్ చేస్తాం..

## సీఐ మహేందర్ కేసులో వెలుగులోకి కీలక విషయాలు

ఇటీవల సైబర్ క్రైమ్ బ్యూరో సీఐ మహేందర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సంగతి తెలిసిందే. హైదరాబాద్ -- నాంపల్లిలోని సైబర్ క్రైమ్ బ్యూరోలో ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించగా.. బాధితుల నుంచి రూ. 2 లక్షల డబ్బులు తీసుకుంటూ సీఐ మహేందర్ ఏసీబీకి చిక్కాడు. కాగా సీఐ మహేందర్ కేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లంచం ఇవ్వకపోతే నీ భార్యను కూడా అరెస్ట్ చేస్తామని.. మా ఏసీపీ కూడా రూ. 30 లక్షలు అడుగుతున్నాడని సీఐ మహేందర్ బాధితుడిని డిమాండ్ చేసినట్టు తేలింది. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి వందల కోట్ల సైబర్ క్రైమ్ కేసులో అరెస్ట్ అయ్యి ఖమ్మం జైలులో ఉండగా.. సీఐ మహేందర్ మరో కేసులో పీటీ వారెంట్ తీసుకుని చంచల్ గూడ జైలుకు తరలించాడు. సీఐ మహేందర్ నిందితుడి తండ్రికి ఫోన్ చేసి, నీ కొడుకుని మరికొన్ని కేసుల్లో అరెస్ట్ చేయాల్సి వస్తుందని బెదిరించి రూ. 2 లక్షలు వసూలు చేసినట్టు గుర్తించారు. అంతేకాదు నిందితుడు బెయిల్ మీద బయటికి వచ్చిన తర్వాత నీ భార్య ఫోన్ నుండి వేరే నిందితుడికి డబ్బు బదిలీ అయిందని, ఆమెను కూడా అరెస్టు చేయాల్సి ఉంటుందని రూ. 7 లక్షలు ఇవ్వాలని సీఐ మహేందర్ బెదిరింపులకు పాల్పడినట్టు సమాచారం.ల సీఐ మహేందర్ ఏసీపీ కూడా రూ. 30 లక్షలు అడుగుతున్నాడని, తోటి సీఐ శ్రీను కూడా డబ్బులు అడుగుతున్నాడని తెలుపడంతో.. అప్పటికే తన భార్య 5 నెలల బాలింతగా




ఉండడంతో నిందితుడు డబ్బులు ఇచ్చేందుకు అంగీకరించి సీఐ మహేందర్‌కు విడతల వారిగా రూ. 3 లక్షలు చెల్లించినట్టు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మరో రూ. 4 లక్షలు కూడా ఇవ్వాలని సీఐ మహేందర్ తీవ్రంగా ఒత్తిడి చేయడంతో సదరు నిందితుడు ఏసీబీని ఆశ్రయించాడు. నిందితుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు సీఐ మహేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# భూముల ధరలకు రెక్కలు

**50 నుంచి 70 శాతం పెరుగుదల**

**నల్లగొండ వీలిన గ్రామాలు, స్లమ్ ఏరియాలో గజం ధర రూ.2,600**

**పెరిగిన ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఇబ్బందులు**

**భూములు, ప్లాట్లు కొనుగోలు చేయడానికి అనాసక్తి**

**మిర్యాలగూడ :** ప్రభుత్వం వ్యవసాయ భూములు, ప్లాట్ల ధరలు పెంచడంతో మిర్యాలగూడ నియోజకవర్గంలో కొనుగోళ్లకు బ్రేకులు పడ్డాయి. నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో భూ ముల ధరలు 50 నుంచి 70 శాతం పెంచడంతో కొనుగోలుదారులు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సందడి తగ్గింది. పట్టణంలోని ఖమ్మం రోడ్డు సాగర్ రోడ్డు పరిధిలో గజం పాత ధర రూ. 27,100 ఉండగా ప్రస్తుతం రూ. 40,700లకు పెంచారు. ప్రభుత్వ దవాఖాన ఏరియాలో పాత ధర రూ. 23 వేలు ఉండగా ప్రస్తుతం రూ. 40,700లకు పెంచారు. రెడ్డి కాలనీలో పాత ధర రూ. 10,800 ఉండగా కొత్తగా రూ. 18,900లకు పెంచారు. పట్టణంలో 50 నుంచి 80 శాతం వరకు ప్లాట్ల ధరలు పెంచారు. మిర్యాలగూడ మండలంలో ఎకరం ధర రూ. 6.75 లక్షలు ఉండగా రూ. 10 లక్షలకు పెం చారు. వివిధ గ్రామాల్లో భూములను బట్టి 50 నుంచి 70 శాతం ధరలు పెం చారు. దామరచర్ల మండలంలో ఎకరం పాత ధర రూ. 9 లక్షలు ఉండగా రూ. 13.50 లక్షలకు పెంచారు. ఈ మండలంలో 50 నుంచి 70 శాతం వరకు భూముల ధరలు పెంచారు. మాడుగులపల్లి మండలంలో ఎకరం పాత ధర రూ. 4లక్షలు ఉండగా ప్రస్తుతం రూ. 7.65 లక్షలకు పెంచారు. ఈ మండలంలో 50 శాతం వరకు ధరలు పెరిగాయి. వేములపల్లి మండలంలోని ఇటిక్యాలలో ఎకరం ధర రూ. 6.70 లక్షలు ఉండగా ప్రస్తుతం రూ. 12.60 లక్షలకు పెంచారు. ఈ మండలంలో 30 నుంచి 55 శాతం భూములు ధరలు పెరిగాయి. అడవిదేవులపల్లి మండలంలో ఎకరం పాత ధర రూ. 5.25 లక్షలు ఉండగా ప్రస్తుతం రూ. 7.80 లక్షలకు పెంచారు. ఈ మండలంలోనూ 50 శాతం ధరల పెంచారు.

**నకిరేకల్ మున్సిపాలిటీలో గజం ధర గరిష్టంగా రూ. 4,400**

నకిరేకల్, జూన్ 6: భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ప్రభుత్వం పెంచిన భూ ముల ధరలు ఈ నెల 5 నుంచే అమలులోకి వచ్చిన విషయం విదితమే. నకిరేకల్ మున్సిపాలిటీలోని 20 వార్డులు, 17 పంచాయతీల్లో భముల




ధరల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. భూముల ధరలు పట్టణంలో ఎక్కువ, గ్రామా ల్లో తక్కువ పెరిగాయి. మున్సిపాలిటీలో గరిష్టంగా గజం ధర రూ. 4,400, గ్రామాల్లో రూ. 500 పెరిగాయి. మున్సిపాలిటీలోని నకిరేకల్-తిప్పర్తి రోడ్డులో గతంలో గజం రూ. 5,800 ఉండగా ప్రస్తుతం రూ. 10,200 , కడపర్తి రోడ్డులో కెనాల్ ఎదుట రూ. 5,800 నుంచి రూ. 8,700, కెనాల్ తరువాత రూ. 5,800 నుంచి రూ. 6,300, మూసీ రోడ్డులో గజం ధర రూ. 5,800 నుంచి రూ. 10, 200, ఇనుపాముల బైపాస్ నుంచి పద్మానగర్ బైపాస్ వరకూ మెయిన్‌రోడ్డులో రూ. 7,800 నుంచి రూ. 13,700, మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో గతంలో గజం ధర రూ. 600 ఉండగా ప్రస్తుతం రూ. 1,100 పెంచారు. భూముల ధరలు 90 శాతం పెరిగినట్లు సబ్ రిజిస్ట్రార్ అనూష చెప్పారు.

**నల్లగొండలో గజం భూమి ధర రూ. 40,700**

నీలగిరి, జూన్ 6: నల్లగొండ పట్టణంలో గజం ధర రూ. 40,700లకు పెం చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పట్టణంలో భూముల ధరలను మూడు విభాగాలుగా విభజించారు. కమర్షియల్, రెసిడెన్సీ, అపార్ట్‌మెంట్ అంటూ ధరలు పెంచేశారు. పెంచిన ధరలు శు క్రవారం నుంచి అమలులోకి వచ్చాయి. 50 నుంచి 100శాతం ధరలు పెంచారు. కార్పొరేషన్‌లోని ప్రధా న రహదారులు, కాలనీల్లో ఎక్కువ శాతం పెంచారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక మోస్తరులో పెరిగాయి. వ్యవసాయ భూములకు 50 నుంచి 60 శాతం మార్కెట్ విలువ పెంచారు. పెరిగిన మార్కెట్ పేద, మధ్యతరగతి ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నాయి. నల్లగొండ పట్టణాన్ని కమర్షియల్, రెసిడెన్సియల్‌గా నిర్ణయిస్తూ 519 ప్రాంతాల్లో ధరలు పెంచారు. అత్యధికంగా ప్రకాశంబాజర్‌లో రూ. 40,700 కాగా అత్యల్పంగా వీలిన గ్రామాల్లో రెసిడెన్షియల్ ఏరియాలో రూ. 2,600 ధర నిర్ణయించారు. ప్రకాశంబజార్‌లో మూడు భాగాల్లో అత్యధికంగా కమర్షియల్ ఏరియాలో మడిగెలు రూ. 40,700 మార్కె ట్ విలువలో ప్రకాశంబజార్ మెయిన్ రోడ్డు, మడిగెలు, తిరుమల కార్నర్‌ను కేటాయించారు. ఉరబ్ మేళాలో రూ. 26 వేలు కాగా అనంద్‌నగర్, వాల్మికినగర్‌లో రూ. 4,200, బోట్టుగూడలో రూ. 4,800లుగా నిర్ణయించారు. మరో స్లాట్‌లో రూ. 39,600 ప్రకాశంబాజార్‌లోని బేకరి నుంచి పాత కలెక్టరేట్ వరకు, గుండగోని మైసయ్య విగ్రహం నుంచి ప్రకాశంబజార్‌లోని బేకరీ వరకు నిర్ణయించారు.

క్లాక్‌టవర్ కేంద్రంగా చుట్టూ ప్రధాన రహదారులు కమర్షియల్ ధర రూ. 32 వేలుగా నిర్ణయించారు. క్లాక్‌టవర్ సెంటర్ నుంచి ఆర్పీ రోడ్డు డీఈ వో కార్యాలయం సమీపంలోని అల్ఫాస్కూల్, పాత కలెక్టరేట్ ఏరియా, న్యూ ప్రకాశంబజార్, గోదాం ఏరియాలు కేటాయించారు. రూ. 26,400 పెద్ద గడియారం నుంచి బస్టాండ్ మీదుగా గొల్లగూడెం వరకు, రైల్వేట్రాక్ వరకు హైదరాబాద్ ఏరియా, డీఎస్పీ కార్యాలయం ఏరియా, ఫైర్ స్టేషన్ ఏరియా, డీఈవో కార్యాయలం ఎదురుగా మిర్యాలగూ రోడ్, మాజ్ కాంప్లెక్స్, ఎన్‌జీవోస్ భవన్, వస్త్రలత బజార్, ఊరబ్ వీధులను నిర్ణయించారు. ఈ ఏరియాలో రెసిడెన్సియల్‌కు రూ. 14 వేల నుంచి 20 వేల వరకు నిర్షయించారు. రూ. 21,300 డీఈవో ఆఫీస్ నుంచి సెయింట్ అల్ఫోస్ స్కూల్ వరకు నిర్ణయించారు. రెసిడెన్షియల్ ఏరియాలకు మాత్రం రూ. 14 వేల నుంచి రూ. 20 వేల వరకు నిర్ణయించారు

# బొగ్గు నిల్వలను చూసేందుకు వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు.. అడ్డుకున్న పోలీసులు

**పెద్దపల్లి :** సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-1 సీఎస్పీలో ఉన్న బొగ్గు నిల్వలను చూసేందుకు వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అడ్డుకున్నారు. సింగరేణిలో భారీగా బొగ్గు మాయం అయ్యిందనే అంశంపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు బలం చేకూరే విధంగా ఆదివారం సాయంత్రం సి ఎస్ పీ కి వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావు ను



బొగ్గు నిల్వలను చూడకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. గోదావరిఖనిలో జరుగుతున్న సింగరేణి పరిరక్షణ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన హరీష్ రావు బొగ్గు నిల్వలను చూసేందుకు వచ్చిన క్రమంలో పోలీసులు అక్కడికి వెళ్లకుండా భారీ బందోబస్తుతో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సింగరేణి ఆర్ జీవన్ లో సంస్థ చెప్పిన లెక్కల ప్రకారం 5 లక్షల టన్నుల బొగ్గు నిలువలు ఉండాల్సి ఉండగా 50వేలు కూడా లేదని తనకు సమాచారం ఉందని ఆయన పేర్కొన్నారు. అబద్ధాలను కప్పిపుచ్చుకోవడానికి పోలీసులు చూడకుండా అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో సైబర్ మోసం.. రూ.95 వేలు పోగొట్టుకున్న యువకుడు

**నస్రుల్లాబాద్ :** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి బీర్కూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు రూ. 95వేలు పోగొట్టుకున్నాడు. బీర్కూర్ గ్రామానికి చెందిన మజార్ అనే యువకుడు బీర్కూర్ లో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మే నెల 2న వాట్సాప్ గ్రూపులో ఆర్టీవో చలాన్ లింక్ వచ్చింది. యువకుడు ఆ లింక్ ని ఓపెన్ చేసి లింక్ అడిగిన



వివరాలను నమోదు చేశాడు. జూన్ 3న తన ఖాతాలో రూ. లక్ష నగదును జమ చేశాడు. జూన్ 6న సాయంత్రం యువకుడి ఖాతాలో నుండి ఆరు దఫాలుగా మొత్తం రూ. 95 వేల నగదును సైబర్ నేరగాళ్లు కాజేశారు. నగదు పోయిన వివరాలు మెసేజ్ రావడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బీర్కూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, 1930కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిజినెస్

### దిగివస్తున్న బంగారం ధర..
### వరుసగా మూడో రోజూ తగ్గుముఖం..!



దేశంలో బంగారం ధరలు వరుసగా మూడో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలకు తోడు దేశీయంగా డిమాండ్ మందగించడంతో పసిడి ధరలు దిగివస్తున్నాయి. జూన్ 7 నాటి ట్రేడింగ్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సుమారు రూ.300 తగ్గి.. రూ.1,52,730 వద్దకు చేరింది. అదేవిధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. నగరంలో కిలో వెండి ధర రూ.2.7 లక్షలుగా నమోదైంది. విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశంలోని ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే.. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.1,54,910గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,000గా ఉంది. ముంబైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,730 వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,910గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,150 వద్ద కొనసాగుతోంది. శనివారం భారత మార్కెట్లో మేలిమి బంగారం సగటు ధర రికార్డు స్థాయిలో రూ.3,000 మేర తగ్గగా.. వెండి ధరలోనూ రూ.10 వేల మేర తగ్గుదల నమోదైంది.

### కస్టమర్ల కోసం టీవీఎస్ కొత్త కాన్సెప్ట్!



భారతదేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ అయిన టీవీఎస్ మోటార్ కంపెనీ 'టీవీఎస్ ప్యాడాక్' అనే కొత్త ప్రీమియం రిటైల్ నెట్‌వర్క్‌ను ప్రారంభించింది. ప్రీమియం మోటార్‌సైకిల్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కంపెనీ దీనిని స్టార్ట్ చేసింది. టీవీఎస్ ప్యాడాక్ ద్వారా వినియోగదారులు సాధారణ షోరూమ్ కంటే మంచి ఎక్స్‌పీరియన్స్ పొందవచ్చు. ఈ ప్రీమియం అవుట్‌లెట్లను లండన్‌కు చెందిన చెక్‌ల్యాండ్ కిండ్లీసైడ్స్ సంస్థ రూపొందించింది. ఇందులో కొత్త ప్రీమియం బైకుల ప్రదర్శన ఉంటుంది. అంతే కాకుండా.. వినియోగదారులకు ప్రత్యేక సలహాలు ఇచ్చే కన్సల్టేషన్ జోన్లు, బ్రాండ్‌కు సంబంధించిన మెర్చండైజ్ వస్తువులు, సర్వీస్ సదుపాయాలు అన్నీ అందుబాటులో ఉంటాయి. అయితే.. తొలి టీవీఎస్ ప్యాడాక్ అవుట్‌లెట్లు 2027 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో ప్రారంభమవుతాయని కంపెనీ వెల్లడించింది. ఆ తరువాత దశలవారీగా వీటిని దేశం మొత్తం విస్తరించే అవకాశం ఉంది.

# కొత్త కారు కొనాలనే వారికి గుడ్‌న్యూస్..
# భారీ డిస్కౌంట్లు ప్రకటించిన కంపెనీలు!

**న్యూఢిల్లీ :** కొత్త కార్లను కొనుగోలు చేయాలనుకుంటున్నారా అయితే ఇది మీకు శుభవార్త. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజ సంస్థలు ఒకేసారి భారీగా రాయితీని ఇస్తున్నట్టు ప్రకటించాయి. మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్‌లు ఏకంగా తమ మాడళ్లపై రూ.2.15 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్టు వెల్లడించాయి. ఈ ఆఫర్లు ప్రస్తుత నెలకు మాత్రమే వర్తించనున్నాయని, వీటిని నగదు డిస్కౌంట్, ఎక్స్చేంజ్ బోనస్, స్క్రాపింగ్ ఇన్సెంటివ్స్, లాయల్టీ రివార్డ్, కార్పొరేట్ ప్రయోజనాలు కలుపుకొని ఎంపిక చేసిన మాడళ్లపై రూ.2 లక్షల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపాయి.




**హ్యుందాయ్..**

హ్యుందాయ్ మోటర్స్ ఎంపిక చేసిన మాడళ్లపై లక్ష రూపాయల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. క్రెటా ఎస్‌యూవీని కొనుగోలు చేసిన వారికి లక్ష రూపాయల వరకు డిస్కౌంట్ ఇస్తున్న సంస్థ..వెర్నాపై రూ.95 వేలు, అప్‌డేటెడ్ మాడల్‌పై రూ.55 వేలు, క్రెటా ఎలక్ట్రిక్ మాడల్‌పై రూ.85 వేల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని ఆటోకార్ ఇండియా తాజాగా వెల్లడించింది. వీటితోపాటు గ్రాండ్ ఐ10 నియోస్‌పై రూ.78 వేలు, అల్కాజర్‌పై రూ.75 వేలు, ఐ20, ఐ20 ఎన్ లైన్ మాడల్‌పై రూ.63 వేలు, ఎక్సటర్‌పై రూ.43 వేల డిస్కౌంట్, ఔరా మాడల్‌పై రూ.25 వేలు, వెన్యూపై రూ.5 ప్రయోజనాలు కల్పిస్తున్నది.

**టాటా మోటర్స్...**

పలు ప్యాసింజర్ వాహనాలపై రూ.55 వేల వరకు రాయితీ ఇస్తున్నట్టు టాటా మోటర్స్ ప్రకటించింది. ఈ ఆఫర్లు 2026లో విడుదలైన ఎస్‌యూవీలు, పంచ్, టియాగో మాడళ్లు ఉన్నాయి. వీటిలో నెక్సాన్‌పై రూ.55 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్న సంస్థ..కర్వ్‌పై రూ.55 వేలు, హారియర్, సఫారీ ఎస్‌యూవీపై రూ.45 వేల వరకు, అల్ట్రోజ్ రూ.40 వేల వరకు, టియాగోపై రూ.35 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది.

**మారుతి కార్లపై**

మారుతి సుజుకీ కూడా రాయితీలను ప్రకటించింది. ఇన్విక్టో ఎంపీవీ పై రూ.2.15 లక్షల వరకు రాయితీ ఇస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. దీంతోపాటు గ్రాండ్ విటారాపై రూ.1.35 లక్షల వరకు, ఇగ్నిస్‌పై రూ.45 వేలు, బాలెనోపై రూ.40 వేలు, ఎక్స్ఎల్ఆర్‌పై రూ.45 వేలు, జిమ్నీపై రూ.45 వేలు, ఫ్రాంక్స్‌పై రూ.25 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. వీటిలో ఎక్స్చేంజ్ బోనస్, లాయల్టీ రివార్డులు, కార్పొరేట్ డిస్కౌంట్లు ఇస్తున్నది.

# ఐటీ రిటర్నుల ఫైలింగ్‌కు వేళాయే..

ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నుల ఫైలింగ్ సీజన్ ప్రారంభమైంది. ఉద్యోగులు, ఇండివిడ్యువల్స్.. ఐటీఆర్-1 (సహజ్) ద్వారా, ఆడిట్ అవసరం లేని వృత్తి నిపుణులు, చిన్న చిన్న వ్యాపారాలు ఉన్న వ్యక్తులు ఐటీఆర్-4 (సుగమ్) తో ఆదాయ పన్ను శాఖ 'ఈ ఫైలింగ్' పోర్టల్ ద్వారా తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేయాలి. అసెస్‌మెంట్ ఇయర్ (ఏవై) 2026-27కి సంబంధించి పన్ను మినహాయింపు పరిమితులు, పాన్‌తో ముడిపడి ఉన్న లావాదేవీలు, ట్యాక్స్ డిడక్షన్లు, టీడీఎస్ పరిమితులు, పెనాల్టీల రూల్స్‌లో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. తమ ఐటీ రిటర్నులు దాఖలు చేసే ముందే ఉద్యోగులు, వ్యాపారులు, సీనియర్ సిటిజన్లు, మదుపరులు ప్రధానంగా వచ్చిన మార్పులను అర్థం చేసుకోవాలి. లేకపోతే అనేక సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఈ కింది మార్పులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాత ట్యాక్స్ విధానంలో తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేసే వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్ (ఏఓపీలు), బాడీ ఆఫ్ ఇండివిడ్యువల్స్ (బీఓఐ)ల వార్షికాదాయంలో రూ.2.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

60 నుంచి 80 ఏళ్ల మధ్య వయసు ఉన్న రెసిడెంట్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.3 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు లభిస్తుంది.

80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.5 లక్షల వరకు పన్ను మినహాయింపు

అదే కొత్త పన్ను విధానంలో రిటర్నులు ఫైల్ చేస్తే సెక్షన్ 115 బీఏసీ కింద రూ.4 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.




**స్టాండర్డ్ డిడక్షన్**

ఉద్యోగులు, పెన్షనర్లకు పాత పన్ను విధానంలో అయితే రూ.50,000 వరకు, కొత్త పన్ను విధానంలో రూ.75,000 వరకు స్టాండర్డ్ డిడక్షన్ లభిస్తుంది. ఉద్యోగులు కొత్త ట్యాక్స్ విధానానికి మారడాన్ని ప్రోత్సహించేందుకు ఆ విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను ఎక్కువగా అనుమతించారు.

సెక్షన్ 80సీ కింద ఈ కింది పెట్టుబడులు, చెల్లింపులకు చేసే రూ.1.5 లక్షల వరకు మినహాయింపు ఇస్తారు.

పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్ పెట్టుబడులు

ఎల్ఐసీ ప్రీమియం చెల్లింపులు

పిల్లల ట్యూషన్ ఫీజులు, గృహ రుణ అసలు చెల్లింపులు

**'పాన్' ఎప్పుడు తప్పనిసరి?**

బ్లాక్‌మనీకి చెక్ పెట్టేందుకు అధిక విలువ (హైవాల్యూ) కలిగిన లావాదేవీలకు 'పాన్' నంబర్ కోట్ చేయడాన్ని తప్పనిసరి చేశారు.

రూ.10 లక్షలకు మించిన ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లు

రూ.50,000 పైబడిన హోటల్, రెస్టారెంట్ల బిల్లులు

రోజువారీ నగదు డిపాజిట్లు రూ.50,000 మించితే

రూ.2 లక్షలకు మించిన వస్తు, సేవల కొనుగోళ్లు

రూ.2 లక్షలకు మించిన విదేశీ ప్రయాణ ఖర్చులు

# హ్యాట్రిక్‌తో చెలరేగిన షమీ..
# మరోసారి సెలెక్టర్లకు సవాల్

భారత క్రికెట్‌లో గత కొంతకాలంగా తీవ్ర అన్యాయానికి గురవుతున్న ఆటగాడు ఎవరైనా ఉన్నారా అంటే, అది మహ్మద్ షమీయే అని చెప్పాలి. ఎందుకంటే ఇతగాడు ఫార్మాట్లకతీతంగా ఎంత అద్భుతంగా రాణించినా, జాతీయ జట్టులోకి తిరిగి రాలేకపోతున్నాడు. హర్షిత్ రాణా లాంటి బౌలర్ ఏమీ సాధించకపోయినా, ప్రతిసారి జట్టులో దర్శనమిస్తున్న వేల, షమీకి జరుగుతున్న అన్యాయంపై కొందరు తీవ్రస్థాయిలో గళమెత్తుతున్నారు. హర్షిత్‌కు ఉన్న అర్హతలేంటి, షమీకి లేనివేంటి అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై బీసీసీఐని, సెలెక్టర్లను, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను నిలదీస్తున్నారు. తాజాగా ఐర్లాండ్, ఇంగ్లండ్ టీ20 సిరీస్‌లతో పాటు ఆసియా క్రీడలకు భారత జట్టును ప్రకటించగా.. షమీకి మరోసారి మొండిచెయ్యే ఎదురైంది. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026లో అద్భుత ప్రదర్శనలు



చేసినా, సెలెక్టర్లు షమీని పరిగణలోకి తీసుకోలేదు. తాను లేని భారత జట్లను ప్రకటించిన గంటల వ్యవధిలోనే షమీ హ్యాట్రిక్ వికెట్లు తీసి సెలెక్టర్లకు సవాల్ విసిరాడు. బెంగాల్ టీ20 లీగ్ 2026లో భాగంగా నిన్న జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్‌ను సాధించాడు. ఈ టోర్నీలో సిలిగురి స్ట్రయికర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న షమీ.. రార్ టైగర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో వరుస మూడు బంతుల్లో మూడు వికెట్లు తీశాడు. మొదటగా తన ఐపీఎల్ సహచరుడు షాబాజ్ అహ్మద్‌ను ఔట్ చేసిన షమీ.. ఆ తర్వాతి రెండు బంతుల్లో రోహిత్ కుమార్, దీపాంజన్ ముఖర్జీ వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా నాలుగు ఓవర్లలో 27 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీశాడు. షమీ (4/27)తో పాటు కరణ్ లాల్ (3/36) అద్భుత బౌలింగ్ చేయడంతో రార్ టైగర్స్‌పై సిలిగురి స్ట్రయికర్స్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన స్ట్రయికర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేయగా.. ఛేదనలో షమీ, కరణ్ లాల్ ధాటికి తడబడిన రార్ టైగర్స్ 9 వికెట్లు కోల్పోయి 184 పరుగులకే పరిమితమైంది.

# సూర్యకుమార్ యాదవ్ రిటైర్మెంట్!?

భారత క్రికెట్‌లో కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ప్రస్థానం ముగిసింది. టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతల నుంచి సూర్యకుమార్‌ను బీసీసీఐ సెలక్షన్ కమిటీ తప్పించింది. అతడి స్థానంలో మరో ముంబై ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించారు. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా క్రీడలకు ప్రకటించిన భారత జట్లలో సూర్యకుమార్‌కు కనీసం ఆటగాడిగా కూడా చోటు దక్కించుకోలేకపోయాడు. పేలవ ఫామ్ కారణంగానే సెలక్టర్లు ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత్‌కు ఆసియాకప్, టీ20 ప్రపంచకప్‌ను అందించినప్పటికి అతడి ఫామ్ మాత్రం దారుణంగా పడిపోయింది. ఐపీఎల్-2026లోనూ సూర్య రాణించలేకపోయాడు. ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన సూర్యకుమార్ 13 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 270 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ కారణాలతో అతడిని జట్టు నుంచి తప్పించారు.

**సూర్య రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?**

అయితే సూర్యకుమార్‌పై వేటు పడిన కొద్దిసేపటికే అతడికి సంబందించి ఒక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. "భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో దక్కిన గొప్ప గౌరవం. విమర్శలు, ఆన్‌లైన్ ట్రోలింగ్ వల్ల తీవ్ర నిరాశకు గురయ్యాను. అందుకే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నాను" అంటూ సూర్యకుమార్ పేరుతో ఉన్న ఒక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా స్క్రీన్‌షాట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే అది ఫేక్ పోస్ట్ అని తేలింది. ఏబఅతీమ్ఖశ్రీబింఎఎ అనే ఒక ఫేక్ అకౌంట్ నుంచి ఎవరో ఆకతాయి చేసిన పోస్ట్ అది. అంతే తప్ప స్కై నుంచి కానీ బీసీసీఐ నుంచి కానీ అతడి రిటైర్మెంట్‌కు



సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సూర్య ప్రస్తుతం ముంబై టీ20 లీగ్‌లో ఆడుతున్నాడు.

## స్పోర్ట్స్

### తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన టీమిండియా



**హైదరాబాద్ :** న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో(ంవర్ ఖ్ఎష్ట్ర) శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ సాధించిన శతకాలతో టీమిండియా భారీ స్కోర్ చేసింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ (177 బంతుల్లో 126, 15ఫోర్లు, 1సిక్స్), కేఎల్ రాహుల్(100), సెంచరీలు సాధించగామూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన సాయి సుదర్శన్ (81), రిషబ్ పంత్ (81), వాషింగ్టన్ సుందర్(52) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు.హైదరాబాద్ వార్తలు అఫ్గానిస్థాన్ బౌలర్లలో సలీమ్ సాఫి 6 వికెట్లతో చెలరేగాడు. రెహమాన్ షరీఫీ, హష్మతుల్లా షాహిదీ తలొక వికెట్ పడగొట్టారు. కాగా, బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై లభించిన అవకాశాన్ని యశస్వి జైస్వాల్సద్వినియోగం చేసుకోలేకపోయాడు.సఫీ బౌలింగ్‌లో (24) పరుగులకే వెనుదిరిగాడు.



# చిరంజీవి-బాబీ మూవీలో కన్నడ బ్యూటీ రచితా రామ్!

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీజు+ూ158' సినిమా గురించి ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం మొదట మలయాళ బ్యూటీ హనీ రోజ్‌ను అనుకున్నారు. అయితే డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుని, అడ్వాన్స్ కూడా వెనక్కి ఇచ్చేసిందని ఇండస్ట్రీ టాక్. ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం కన్నడ స్టార్ హీరోయిన్ రచితా రామ్‌ను మేకర్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. గతంలో 'సూపర్ మచ్చి' చిత్రంలో నటించిన రచితకు తెలుగులో ఇది రెండో సినిమా. కూలీ సినిమాతో రచితకు మంచి గుర్తింపు రాగా.. ఈ సినిమా మరింత ప్లస్ కాబోతుందని సమాచారం. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో వస్తున్న ఈ చిత్రంలో చిరు కూతురిగా మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ నటిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ తమిళనాడులోని పొల్లాచ్చి పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది





## త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా?..

# నెట్టింట వైరల్‌గా మారిన 'మంగళసూత్రం' ఫొటో!

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఉండే 'మిన్ను' (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు. దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా? పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ? అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యుండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యుండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు.

# షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు..

# 'నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ' బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 'మున్నాభాయ్ వీదీదీూ' చిత్రంతో పాటు 'సిటీ ఆఫ్ డ్రీమ్స్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి

# 'బిగ్‌బాస్' ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 10వ సీజన్ వచ్చేస్తోంది




'బిగ్‌బాస్' అభిమానులకు గుడ్ న్యూస్. బిగ్‌బాస్ 10వ సీజన్ రాబోతుంది. ఇప్పటికే 9 సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఈ బిగ్ రియాల్టీ షో.. త్వరలోనే 10వ సీజన్‌తో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ వీడియోని విడుదల చేశారు నిర్వాహకులు. 10వ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జుననే హోస్ట్‌గా వ్యవహరించబోతున్నాడు. 'బిగ్‌బాస్.. ఎన్నో యుద్ధాలు గెలుచుకున్న రాజ్యం మాత్రమే కాదు, ఎంతోమంది హృదయాలు గెలుచుకున్న మహా సామ్రాజ్యం'అంటూ నాగార్జున చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తో స్పెషల్ వీడియో ప్రారంభం అవుతుంది. బిగ్‌బాస్‌పై రూపొందించిన ఓ ప్రత్యేక పాటతో వీడియో ఆద్యంతం అలరించేలా సాగుతుంది. చెదరని ప్రస్థానం..తరగని అభిమానం బిగ్‌బాస్ సొంతం. ఈ ప్రస్థానం ఇంకో కొత్త చాప్టర్‌కి సాక్ష్యం కాబోతుంది. ఈ సారి మీరు చూడబోయేది బిగ్‌బాస్ దశావతారం' అంటూ సీజన్ 10పై ఆసక్తిని పెంచేశాడు నాగార్జున. ఇక ప్రతి సీజన్ ఏదో ఒక క్యాప్షన్‌తో వచ్చే బిగ్‌బాస్.. ఈ సారి కూడా 'ఆటలో సవాలు కాదు.. ఆటే సవాలు' అనే క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే షో ఎప్పుడు ప్రారంభం అవుతుంది? కంటెస్టెంట్స్ ఎవరనే విషయాలను మాత్రం ప్రకటించలేదు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com